క్లుప్తంగా

ఇఫ్తార్ విందుకు హాజరైన ఎమ్మెల్యే కేపీ


ముస్లింలతో ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

గిద్దలూరు రూరల్: నగర పంచాయతీ కో ఆప్షన్ సభ్యుడు షేక్ మస్తాన్‌వలి తన నివాస గృహంలో గురువారం రాత్రి ఇచ్చిన ఇఫ్తార్ విందుకు వైఎస్సార్ సీపీ గిద్దలూరు అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింల అభ్యున్నతి కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తోందన్నారు. ముస్లింల సంక్షేమం కోసం జగనన్న ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోందన్నారు. వైస్ చైర్మన్ ఆర్‌డీ రామకృష్ణ, వైఎస్సార్ సీపీ నాయకులు దేమా శ్రీరాములు యాదవ్, కావేటి ఈశ్వర్‌నాయుడు, ముద్దర్ల శ్రీను, గఫూర్ పాల్గొన్నారు.

దొనకొండ టీడీపీలో వర్గపోరు

దొనకొండ: మండలంలో టీడీపీ రెండు వర్గాలుగా విడిపోయింది. కార్యకర్తలు అయోమయంలో పడిపోయారు. తన వర్గానికి పెత్తనం కావాలంటూ శివయ్య వర్గం, తనకు పెత్తనం కావాలంటూ వెంకన్న వర్గం పోటీ పడుతున్నాయి. కార్యకర్తలకు దిక్కు తోచలేదు. మండలంలో 18 పంచాయతీలున్నాయి. వెంకన్న చౌదరి వర్గంలో సీనియర్ నాయకులు దుగ్గెంపూడి కాశయ్య, షేక్ సర్దార్, కామేపల్లి చెంచయ్య, తోట కోటేశ్వరరావు, మల్లికార్జునశర్మ, పులిమి రమణాయాదవ్, అనంతరాములు తమకు పెత్తనం కావాలంటున్నారు. శివయ్య వర్గంలోని నాయకులు పెత్తనం తమకు కావాలంటున్నారు.గ్రామాల్లోనికార్యకర్తలు డీలా పడ్డారు. పార్టీ అధిష్టానం అభ్యర్థిగా గొట్టిపాటి లక్ష్మిని నిలపడంతో పెత్తనం కావాలంటూ రెండు వర్గాలూ పోటీ పడుతున్నాయి.

పాస్టర్లతో ఆత్మీయ సమ్మేళనం


మాట్లాడుతున్న కాపా రమణారెడ్డి

దొనకొండ: మండలంలో పాస్టర్లంతా వైఎస్సార్ సీపీకి అండగా ఉండాలని తీర్మానించుకున్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం పాస్టర్లతో వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జి కాపా రమణారెడ్డి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు పాస్టర్లంతా సహకరించాలని కోరారు. దర్శి ఎమ్మెల్యే అభ్యర్థి బూచేపల్లి శివప్రసాదరెడ్డి, పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డికి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పాస్టర్లు ప్రతి ఒక్కరికీ పేరు పేరునా మనస్ఫూర్తిగా రమణారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి, మాజీ కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి, కర్నాటి ప్రసన్నాంజనేయరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ గుంటు పోలయ్య, సర్పంచ్ నూనె వెంకటరెడ్డి, పాస్టర్లు పాల్గొన్నారు.

నేడు మద్దలకట్టలో ఎన్నికల ప్రచారం

పెద్దారవీడు: మండల పరిధిలో మద్దలకట్ట, బదీవ్వడు, బద్వీడుచెర్లోపల్లి పంచాయతీల్లో మన ఊరికి మన చంద్రశేఖరన్న ఎన్నికల ప్రచారం శుక్రవారం నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి గురువారం తెలిపారు. ముఖ్య అతిథిగా నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ పాల్గొంటారని పేర్కొన్నారు.

'జార్జి'లో ముగిసిన ఎమర్జ్-2024

మార్కాపురం: జార్జి ఇంజినీరింగ్ కళాశాలలో జాతీయ స్థాయి టెక్నో కల్చరల్ ఫెస్ట్ ఎమర్జ్-2024 గురువారంతో ముగిసింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు మాట్లాడుతూ.. ఎమర్జ్ 2024లో 40 కళాశాలల నుంచి విద్యార్థులు పాల్గొని, దాదాపు 450 టెక్నికల్ పేపర్లు 120 పోస్టర్ ప్రెజంటేషన్లతో ప్రతిభను కనబరిచారన్నారు. వాలిడిక్టరీ కార్యక్రమంలో వివిధ విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, ప్రోత్సాహక బహుమతులు అందజేసినట్లు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని పోటీ ప్రపంచంలో రాణించాలని కళాశాల కార్యదర్శి ఆదిమూలపు విశాల్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో డీన్, డాక్టర్ మస్తానయ్య, కార్యక్రమ కన్వీనర్ పీపీఎస్ నాయక్, ప్రొఫెసర్ ఆది సత్యనారాయణతోపాటు వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

మండే ఎండల్లో పింఛన్ కష్టాలు


కంభం-2 సచివాలయం వద్ద పింఛన్ కోసం..


కురిచేడు: పింఛన్ల కోసం వేచి చూస్తున్న పింఛన్‌దారులు


బేస్తవారిపేట: శింగరపల్లెలో పింఛన్ కోసం లబ్ధిదారుల ఎదురుచూపులు


కంభం సచివాలయానికి పింఛన్ కోసం వస్తున్న వృద్ధురాలు

- టీడీపీ కుట్రలతో వృద్ధులు, వికలాంగులకు అవస్థలు
- వలంటీర్లు దూరం కావడంతో సచివాలయాల వద్ద పడిగాపులు

బేస్తవారిపేట: పింఛన్ల పంపిణీలో టీడీపీ హయాం నాటి పరిస్థితులు మళ్లీ పునరావృతమయ్యాయి. నియోజకవర్గంలో మొదలైన పింఛన్ల పంపిణీ అప్పటి పరిస్థితులు మళ్లీ కనిపించాయి. సచివాలయాల వద్ద వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు మండే ఎండల్లో విలవిల్లాడాల్సి వచ్చింది. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం 2019 నుంచి పింఛన్ల పంపిణీలో మార్పులు తీసుకొచ్చింది. వలంటీర్లను ఏర్పాటు చేసి ఇంటి వద్దే లబ్ధిదారులకు పింఛన్ అందించే సౌకర్యం కల్పించింది. వానొచ్చినా.. దరదొచ్చినా.. సెలవొచ్చినా.. వలంటీర్లు ఠంచన్‌గా ఒకటో తేదీనే ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్ ఇచ్చేవారు. నేడు టీడీపీ కుట్రలతో సచివాలయాల వద్ద పడిగాపులు కావాల్సిన పరిస్థితి ఏర్పడింది. అవ్వాతాతలు, దివ్యాంగులు, వితంతువులు, డయాలసిస్ రోగులు ఇలా 16 రకాల పింఛన్‌దారులు చంద్రబాబు అండ్ కో కుట్రలు, కుతంత్రాలకు మండే ఎండల్లో రోడ్డున పడాల్సి వచ్చింది.

కురిచేడు: కడుపులో నీళ్లు కదలకుండా, దారి కష్టమంటే తెలియకుండా తెల్లారేసరికి ముద్దరముద్దుగా మూడు వేలు చేతిలో పడేవి. నిమ్మగడ్డ, బాబు దెబ్బ వడదెబ్బకన్నా ఎక్కువ ఇక్కట్లు తెచ్చిపెడుతోందని పింఛన్‌దారులు బూతుపురాణం ఎత్తుకుంటున్నారు. గత చంద్రబాబుపాలన మళ్లీ గుర్తు చేస్తున్నారని, ఎన్నికల ముందే ఇన్ని కష్టాలు పెడితే అధికారంలోకి వస్తే మన గతి ఏ మవుతుందని పింఛనుదారులు చర్చించుకుంటున్నారు. కన్నబిడ్డల కన్నా బాగా చూసుకునే జగన్‌మోహనరెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ప్రతి నోటా దీవెనలు వెల్లువెత్తుతున్నాయి. పింఛన్ల పంపిణీ రెండో రోజు వృద్ధులు, వికలాంగులు ఆటోలు, తెలిసిన వారి వాహనాలపై పంచాయతీ కార్యాలయాలకు చేరుకున్నారు. రెండో రోజు కూడా మధ్యాహ్నం వరకు పింఛన్లు పంపిణీ మొదలు కాకపోవడంతో తాగునీటి కోసం నానా అవస్థలు పడ్డారు. కొందరు ఎండ ధాటికి తట్టుకోలేక తిరిగి ఇళ్లకు వెళ్లిపోయారు.

కంభం: వృద్ధులు, వికలాంగులు పింఛన్ డబ్బులు తీసుకునేందుకు రెండో రోజు గురువారం తంటాలు పడ్డారు. ఉదయం 7 గంటల నుంచి పింఛన్లు పంపిణీ చేస్తారని చెప్పడంతో వృద్ధులు, వికలాంగులు తెల్లవారు జాము నుంచే సచివాలయాల వద్దకు చేరుకున్నారు. కంభం-2 సచివాలయం పరిధిలో ఉదయం 7 నుంచే పింఛన్లు ఇవ్వగా కందులాపురం, కంభం-1 సచివాలయాల్లో పింఛన్ల పంపిణీ 9 తర్వాత ప్రారంభమైంది. దీంతో సచివాలయ సిబ్బంది వచ్చే వరకు పింఛనుదారులు తలుపుల ముందు, అరుగులపై కూర్చొని తంటాలు పడ్డారు.

నాగిరెడ్డి దాతృత్వం

కురిచేడు: పింఛన్‌దారులు ఎండ తీవ్రతకు ఇబ్బంది పడుతుండటాన్ని గమనించిన సొసైటీ ప్రెసిడెంట్ పోతిరెడ్డి నాగిరెడ్డి వారికి గురువారం మజ్జిగ ప్యాకెట్లు సరఫరా చేశారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం వరకు సుమారు 300 మజ్జిగ ప్యాకెట్లు అందజేశారు. నాగిరెడ్డి సేవలను వృద్ధులు కొనియాడారు. కౌలూరి నర్సింహా, అంకె కృష్ణ పాల్గొన్నారు.

150 మంది వైఎస్సార్ సీపీలో చేరిక


కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బూచేపల్లి శివప్రసాదరెడ్డి


వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానిస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ, డాక్టర్ శివప్రసాదరెడ్డి


కృష్ణమోహన్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన నాయకులు


వైఎస్సార్ సీపీలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు

దర్శి: ఎటువంటి కమిషన్‌లకు కక్కుర్తి పడని మంచి వ్యక్తి బూచేపల్లి శివప్రసాదరెడ్డిని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబెట్టారు. అందుకే తామంతా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరామని నీలిశెట్టి మురళి, ఆరేటి నాగరాజు తదితర నాయకులు స్పష్టం చేశారు. స్థానిక బూచేపల్లి నివాసంలో మురళి, నాగరాజుల ఆధ్వర్యంలో 40 కుటుంబాలకు చెందిన 150 టీడీపీ నాయకులు గురువారం వైఎస్సార్ సీపీలో చేశారు. వారందరికీ దర్శి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20 ఏళ్లుగా బూచేపల్లి కుటుంబాన్ని చూస్తున్నామని, నీతి నిజాయతీకి మారుపేరన్నారు. మచ్చలేని కుటుంబం వారిదని చెప్పారు. కమిషన్‌లకు పాల్పడే వ్యక్తులు కాదని, అందరికీ సాయం చేసే మంచి గుణం కల వారని స్పష్టం చేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన చాలా బాగుందని, పేదలందరికీ ఇంటింటికీ పథకాలు వస్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని స్పష్టం చేశారు. బూచేపల్లి శివప్రసాదరెడ్డి మాట్లాడుతూ జగనన్న పాలనను మెచ్చి తమపై నమ్మకంతో పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అందరూ కలిసికట్టుగా పని చేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి, వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పార్టీలో చేరిన వారిలో నీలిశెట్టి మురళి, పసుపులేటి సురేష్, ఆరేటి నాగరాజు, పాశం నారాయణ, రాగిశెట్టి ఆంజనేయులు, మల్లికార్జున, నీలిశెట్టి శ్రీను (ఏసన్న), నీలిశెట్టి వెంకటేశ్వర్లు, నీలిశెట్టి పెద్ద కొండయ్య, పసుపులేటి అశోక్, తమ్మిశెట్టి లక్ష్మయ్య, నీలిశెట్టి రమేష్, తమ్మిశెట్టి ఏడుకొండలు, నీడిగంటి ప్రసాద్, పసుపులేటి వెంకటస్వామి, నాయుడు సాయి, పుసులేటి కార్తీక్, నీలిశెట్టి మణికంఠ, నీలిశెట్టి ప్రసన్న, ఆరేటి నాయుడు, నీలిశెట్టి ఏసన్న, పసుపులేటి అంజయ్య, కమ్మిశెట్టి ఆంజనేయులు, కమ్మిశెట్టి పాపయ్య, నీలిశెట్టి కిరణ్, పసుపులేటి నారాయణ, నీలిశెట్టి రవి, నీలిశెట్టి మహేష్, నాయుడు మీరయ్య, పాశం బాలాజీ, నీలిశెట్టి ఏడుకొండలు, నీలిశెట్టి సిహాచలం, పసుపులేటి ఆదినారాయణ, పసుపులేటి సతీష్‌లు ఉన్నారు. గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

కురిచేడు: స్థానిక తూర్పు హరిజనవాడకు చెందిన 20 కుటుంబాల వారు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ సమక్షంలో ఆ పార్టీలో చేరారు. వారిని శివప్రసాదరెడ్డి, వెంకాయమ్మలు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీలో ఎంతకాలం పనిచేసినా తమకు ఎటువంటి అభివృద్ధి జరగలేదని, వైఎస్ జగన్‌మోహనరెడ్డి అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో అభివృద్ధి చెందుతున్నామని, అందుకోసమే పార్టీలోకి స్వయంగా వచ్చినట్లు పేర్కొన్నారు. పార్టీలో చేరిన వారిలో అల్లూరి కోటేశ్వరరావు, ఎం.నారాయణ, బొమ్మతోటి పెద్ద చెన్నకేశవులు, యూ.ఓబులేసు సమక్షంలో మరో 16 కుటుంబాల వారు చేరారు. మండల జేసీఎస్ కన్వీనర్ మేరువ సుబ్బారెడ్డి, జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనర్ షేక్ సైదా, మేరువ పిచ్చిరెడ్డి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ నిమ్మకాయల రాజయ్య పాల్గొన్నారు.

కంభం: మండలంలోని లింగాపురం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు నరాళ కేశవరెడ్డి, నరాళ చెన్న కృష్ణారెడ్డి, అర్ధవీడు మండలం మాగుటూరుకు చెందిన ఆవుల చెన్నారెడ్డి, పలువురు నాయకులు గురువారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. గిద్దలూరు నియోజకవర్గ సమన్వయకర్త, మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సోదరుడు కృష్ణమోహన్ రెడ్డి వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వైఎస్సార్ సీపీ విజయం కోసం కష్టపడి పనిచేస్తామని తెలిపారు.

బేస్తవారిపేట: మండలంలోని కొత్త మల్లాపురానికి చెందిన టీడీపీ ముఖ్య నాయకుడు అంగిరేకుల కోటేశ్వరరావు, అతని అనుచరులు వైఎస్సార్ సీపీలో చేరారు. వైఎస్సార్ సీపీ గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి సోదరుడు కుందూరు కృష్ణమోహన్‌రెడ్డి పార్టీ కండువా కప్పి సాదారంగా పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి, జెడ్పీటీసీ బీవీ రాజయ్య, ఎంపీటీసీ శ్రీనివాసులు, నీటి సంఘం అధ్యక్షుడు జడబోయిన కోటేశ్వరరావు పాల్గొన్నారు. మండలంలోని చెన్నుపల్లెలో బుధవారం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి సమావేశం చూసేందుకు వైఎస్సార్ సీపీ కార్యకర్తలు గొర్ల గురవయ్య, బింగి గాబ్రియేల్, సగిలి ఆరోగ్యం వెళ్లారు. బలవంతంగా వారు తమకు టీడీపీ కండువాలు కప్పినట్లు కార్యకర్తలు తెలిపారు. మేము ఎన్నటికీ వైఎస్సార్ సీపీలోనే కొనసాగుతామని గురువారం తెలిపారు.

వైవీకి జెడ్పీటీసీ మారం అభినందనలు


వైవీకి అభినందనలు తెలుపుతున్న జెడ్పీటీసీ మారం

తాళ్లూరు (ముండ్లమూరు): రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి ప్రమాణస్వీకార కార్యక్రమానికి తాళ్లూరు జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డి హాజరయ్యారు. గురువారం ఢిల్లీలో వైవీ సుబ్బారెడ్డి రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డి ఆయన్ను కలిసి శాలువా, పూలబొకేతో అభినందనలు తెలిపారు. అభినందనలు తెలిపిన వారిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ మూలంరెడ్డి అంజలి ప్రసాద్‌రెడ్డి, ప్రకాశం జిల్లా సేవాదళ్ ప్రధాన కార్యదర్శి గంగిరెడ్డిపాలెం యలమందారెడ్డి ఉన్నారు.

టీడీపీ ర్యాలీ అట్టర్ ఫ్లాప్

దర్శి: పట్టణంలో గురువారం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియాల లక్ష్మి ర్యాలీ అట్టర్ ఫ్లాప్ అయింది. భారీ ఎస్టిమేషన్‌తో బయల్దేరి రావాలనుకున్నా టీడీపీ కార్యకర్తలు మాత్రం కదలి రాలేదు. దీంతో నాయకులకు ఏం చేయాలో పాలుపోక వాహనాలను ట్రాఫిక్‌కు అడ్డుపెట్టి ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగించారు. జనాలు రారని తెలిసి గ్రామ గ్రామానిక మద్యం ఏరులై పారించారు. రోడ్ల వెంట ఎక్కడ చూసినా తాగి ఊగుతూ కార్యకర్తలు కనిపించారు. దర్శికి ర్యాలీలా వచ్చి గడియార స్తంభం సెంటరులో ప్రసంగించి కురిచేడు వైపు రోడ్డులో ర్యాలీ కదిలి వెళ్లింది. జన స్పందన లేకపోవడంతో జిల్లా నుంచి వచ్చిన నాయకులు ఇదేమి ఖర్మరా బాబూ అంటూ అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఇదిలా ఉండగా స్థానికులు మాత్రం వాహనాలు అడ్డుపెట్టి నాలుగు గంటల నుంచి టీడీపీ వారు చేసిన హైడ్రామాపై ప్రజలు మండిపడ్డారు. అసలే ఇరుకు రోడ్లు కావటం, నాలుగు గంటల నుంచి 8 గంటలకు జరిగే మీటింగుకు వాహనాలు అడ్డుపెట్టడంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

భక్తిశ్రద్ధలతో అయ్యప్పస్వామి విగ్రహ ప్రతిష్ఠ

గిద్దలూరు రూరల్: పట్టణంలోని అటవీశాఖ సమీపం అయ్యప్పస్వామి ఆలయంలో గురువారం అయ్యప్పస్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అయ్యప్పస్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం సందర్భంగా గత నెల 31వ తేదీ నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అర్చక స్వాములు హోమాలు, యజ్ఞాలను శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నారు. అయ్యప్పస్వామితో పాటు గణపతి, సుబ్రహ్మణ్యం స్వాములు, ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ నాయకులు కామూరి రమణారెడ్డి భక్తులకు అన్నదానం చేశారు.

పాఠశాల పనివేళలు మార్చాలి

- పండిత పరిషత్ విజ్ఞప్తి

మార్కాపురం టౌన్: రోజురోజుకూ ఎండ, వడగాడ్పులు తీవ్రమవుతున్న దృష్ట్యా పాఠశాలల పనివేళలను మార్చాలని పండిత పరిషత్ అధ్యక్షుడు ఎస్.సంపత్‌కృష్ణ, ప్రధాన కార్యదర్శి ఎం.రవిచంద్రకుమార్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఉదయం పాఠశాలలకు వచ్చి తిరిగి వెళ్లే సమయంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ముఖ్యంగా ఇతర గ్రామాలకు వెళ్లే పిల్లలు ఇబ్బంది పడుతున్నారని వివరించారు. పాఠశాలలను ఉదయం 8 నుంచి 11.30 గంటల వరకు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ సంచాలకులు, ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్‌కు వారు విజ్ఞప్తి చేశారు.

ముమ్మరంగా ఏర్పాట్లు

కొనకనమిట్ల: మండలంలోని దొనకొండ అడ్డరోడ్డు వద్ద ఈ నెల 7వ తేదీన జరగనున్న మేమంతా సిద్ధం సభ ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి నేతృత్వంలో జరుగుతున్న పనులను ఎమ్మెల్యే అన్నా రాంబాబు గురువారం పరిశీలించారు. ఆయన వెంట ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణయాదవ్, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, పార్టీ కన్వీనర్ శంకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

సీఎంగా జగన్ కొనసాగాలి

- వైఎస్సార్ సీపీ వై.పాలెం అభ్యర్థి తాటిపర్తి


మహిళలను ఓట్లు అభ్యర్థిస్తున్న తాటిపర్తి

పెద్దదోర్నాల: సంక్షేమ అభివృద్ధి ఫలాలు లబ్ధిదారులకు సక్రమంగా అందాలంటే ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహనరెడ్డే కొనసాగాలని యర్రగొండపాలెం నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ పేర్కొన్నారు. మన ఊరికి మన చంద్రశేఖరన్న కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని ఎగువ చర్లోపల్లి, చిలకచర్ల, నందిగూడెం, యడవల్లి గ్రామాల్లో ఆయన గురువారం ఎన్నికల ప్రచారం చేశారు. ఆయా గ్రామాల్లో తాటిపర్తికి ప్రజలు అడుగడుగునా నీరాజనం పలికారు. పార్టీ శ్రేణులతో కలిసి ఆయన ఆయా గ్రామాల్లో ఇంటింటా ప్రచారం చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అవినీతికి ఆస్కారం లేకుండా ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేయడంలో సీఎం వైఎస్ జగన్‌మోహనరెడ్డి దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన చంద్రబాబు ప్రజలను మోసం చేశారని, సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశారని పేర్కొన్నారు. వై.చర్లోపల్లి సర్పంచ్ నాగుల కొండమ్మ, ఎంపీటీసీలు పులుగుజ్జు కుమారి, పొందుగుల నాగమల్లేశ్వరి, నాయకులు అల్లు రాంభూపాల్‌రెడ్డి, పులివేముల గాలెయ్య, కొత్తకోట బాలరాజు, కొత్తకోట పెద్దకోటయ్య, అల్లు రాంకోటిరెడ్డి, బలరాంనాయక్, బోడేనాయక్, శ్యామ్యేలు, కాకర్ల రత్నమయ్య, కొంగని, మల్లికార్జున, జంగా పుల్లయ్య, చిట్యాల వెంకటేశ్వరరెడ్డి, యక్కంటి శ్రీకాంత్‌రెడ్డి, అలుగుల లక్ష్మయ్య, మల్లెల మధుసూదన్‌రెడ్డి, శింగా వెంకటేశ్వర్లు, సింగా నడిపయ్య, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు అమిరెడ్డి రామిరెడ్డి, మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్దుల్ మజీద్, యర్రగొండపాలెం సర్పంచి అరుణాబాయి, సొసైటీ అధ్యక్షుడు వెన్నా కాశిరెడ్డి, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మా యల్లేష్, మైనారిటీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దూదేకుల రసూల్, యక్కంటి వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

జగనన్న బస్సు యాత్రను జయప్రదం చేయాలి

- వైఎస్సార్ సీపీ దర్శి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి


మాట్లాడుతున్న డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి

ముండ్లమూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపడుతున్న మేము సిద్ధం బస్సు యాత్రలో వైఎస్సార్ సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని ఆ పార్టీ దర్శి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి అన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో గురువారం మండల స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 7వ తేదీన పొదిలి మండలంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బస్సు యాత్ర జరగనుందన్నారు. బస్ యాత్రను విజయవంతం చేసేందుకు నాయకులు, మహిళలు సిద్ధంగా ఉండాలన్నారు. సమావేశంలో మండల ఇన్‌చార్జ్‌లు వెంకటరత్నం, కాపా నరసింహారెడ్డి, ఎంపీపీ సుంకర సునీతా బ్రహ్మారెడ్డి, జెడ్పీటీసీ తాతపూడి రత్నరాజు, జేసీఎస్ మండల కన్వీనర్ మేడికొండ జయంతి, వైస్ ఎంపీపీలు బంకా రమణమ్మ నాగిరెడ్డి, వేముల పద్మావతిజానకిరామయ్య, మండల మాజీ కన్వీనర్ సూదిదేవర అంజయ్య, సర్పంచ్‌ల సంఘ మండల మాజీ అధ్యక్షుడు చింతా శ్రీనివాసరెడ్డి, రెడ్డి సంఘ జిల్లా అధ్యక్షుడు మేకల వెంకటేశ్వరరెడ్డి, నాయకులు పాలడుగు చిరంజీవి, పేరయ్య చౌదరి, కొండారెడ్డి, అంజిరెడ్డి, మేడగం వెంకటరమణారెడ్డి, భిక్షాలురెడ్డి, భద్రి సుబ్బారెడ్డి, గుణపాటి వెంకటేశ్వరరెడ్డి, వెంకటప్పారెడ్డి, బిజ్జం కృష్ణారెడ్డి, యరబ్రోలు శ్రీనివాసరెడ్డి, వేముల శ్రీను, ముతికేపల్లి కృష్ణారెడ్డి, వెంగళరెడ్డి, కోటిరెడ్డి, తాతపూడి శాంతకుమార్, కోటి, దుగ్గినేని వెంకట్, మధుబాబు, వాతల రామిరెడ్డి, మొదుళ్ల సుబ్బారెడ్డి, జిల్లెలమూడి శివయ్య, పాల్గొన్నారు.

తాళ్లూరు (ముండ్లమూరు): రానున్న ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు కలిసి పని చేయాలని వైఎస్సార్ సీపీ దర్శి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి అన్నారు. మండలంలోని తూర్పుగంగవరం పార్టీ కార్యాలయంలో గురువారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నాయకులు ప్రతి కార్యకర్తను కలిసి వారి సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా జగనన్న ముఖ్యమంత్రి అవడం ఖాయమన్నారు. పింఛన్‌ల అందే వరకు వృద్ధులు, మహిళలకు మన పార్టీ నాయకులు అండగా నిలవాలన్నారు. ఈ నెల 7వ తేదీన పొదిలి మండలంలో జరిగే జగనన్న బస్ యాత్రను జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో మండల ఇన్‌చార్జ్‌లు చిన్నపురెడ్డి మస్తాన్‌రెడ్డి, నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు తూము వెంకట సుబ్బారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ యాడిక శ్రీనివాసరెడ్డి, సర్పంచ్‌ల సంఘ మండల అధ్యక్షుడు మారం ఇంద్రసేనారెడ్డి, మాజీ ఎంపీపీలు పోశం మధుసూదనరెడ్డి, కోటా రామిరెడ్డి, గోళ్లపాటి మోషే, మాజీ జెడ్పీటీసీ లోకిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఐవీ సుబ్బారెడ్డి, సొసైటీ అధ్యక్షుడు యాడిక యలమందారెడ్డి, కుమ్మిత జయరామిరెడ్డి, సర్పంచ్‌లు కోటా శివలక్ష్మీవెంకటరామిరెడ్డి, పోశం సుమలతాశ్రీకాంత్‌రెడ్డి, చిమటా సుబ్బారావు, ఎస్‌కే వలి, చార్లెస్‌సర్జన్, మందా శ్యాంసన్, ఎంపీటీసీ సభ్యుడు చినపుల్లమ్మ యోహాన్, ప్రభుదాస్, బాలకోటయ్య, మండల నాయకులు పులి ప్రసాద్‌రెడ్డి, గుజ్జుల యోగిరెడ్డి, భీమిరెడ్డి నాగమల్లేశ్వరరెడ్డి, జక్కుల రామకృష్ణ, పూనూరి దేవదానం, గువ్వల వెంకటశ్రీనివాసరెడ్డి, కటకంశెట్టి శ్రీనివాసరావు, పుట్టా హరిబాబు పాల్గొన్నారు.

అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం


ఎమ్మెల్యే కేపీకి సంఘీభావం తెలిపేందుకు వచ్చిన ప్రజలు

- ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

అర్ధవీడు (కంభం): వైఎస్సార్ సీపీ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని గిద్దలూరు నియోజకవర్గ అభ్యర్థి, మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. గురువారం అర్ధవీడు మండలం కందుకూరు, మాగుటూరు తండా, పోతురాజుటూరు, రంగాపురం, బొమ్మిలింగం గ్రామాల్లోని ఎస్టీలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పాలన అందిస్తున్న ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ అండగా ఉండాలన్నారు. వైఎస్సార్ సీపీని మరోమారు అధికారంలోకి తీసుకొని రావడం ద్వారా ప్రజలందరూ సంతోషంగా ఉండవచ్చని తెలిపారు. ఎమ్మెల్యే సోదరుడు కృష్ణమోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు చెన్ను విజయ, మాజీ ఎంపీపీ రవికుమార్ యాదవ్, వైఎస్సార్ సీపీ నాయకులు నారు అశోక్ రెడ్డి, నారు మాధవరెడ్డి, ఓంకార్‌రెడ్డి పాల్గొన్నారు.

దర్శిలో వైఎస్సార్ సీపీ ఘన విజయం ఖాయం


బొట్లపాలెంలో మాట్లాడుతున్న శివప్రసాదరెడ్డి

దర్శి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఘన విజయం ఖాయమని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి అన్నారు. మండలంలోని బొట్ల పాలెంలో మన ఊరు మన శివన్న కార్యక్రమం గురువారం జరిగింది. బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మకు స్థానికులు ఘన స్వాగతం పలికారు. బూచేపల్లి శివప్రసాదరెడ్డి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారన్నారు. జగనన్న ప్రవేశ పెట్టిన సంక్షేమం అభివృద్ధి, పథకాలు ప్రజలందరికీ అందుతున్నాయన్నారు. మాట తప్పని మడమ తిప్పని నేత ఒక్క సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డే అని స్పష్టం చేశారు. బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ పేదరికంతో విద్య దూరం కాకూడాదని, పేద విద్యార్థులందరూ ఉన్న చదువులు చదువుకోవాలని అమ్మ ఒడి పథకం ప్రవేశ పెట్టారన్నారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన కుమారుడు బూచేపల్లి శివప్రసాదరెడ్డికి, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీపీ సుధా అచ్చయ్య, మండల కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, ఎంపీటీసీ ఆలూరి నరేష్, సర్పంచ్ గంధం ఎలమంద, గ్రామ నాయకులు సాగం వెంకటరెడ్డి, గంగిరెడ్డి బాలకోటిరెడ్డి, గంగిరెడ్డిపాలెం శ్రీనివాసరెడ్డి, భోగసముద్రం సుబ్బారెడ్డి, వైస్ ఎంపీపీ సోము దుర్గారెడ్డి, కొరివి ముసలయ్య, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ కేవీ రెడ్డి, మాజీ సాగర్ ప్రాజెక్టు వైస్ చైర్మన్ సద్ది పుల్లారెడ్డి, సోషల్ మీడియా కో కన్వీనర్ ఎర్రమల మధుసూదన్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాకనాటి మహానందరెడ్డి, శీలం శ్రీనివాసరెడ్డి, గోపాల్‌రెడ్డి, బండారు అప్పన్న, బండారు సుబ్బారావు, ముత్తుకూరు శ్రీను, కొత్తపల్లి శ్రీను, మిట్ట వెంకట్రావు, దేవరకొండ వెంకటస్వామి పాల్గొన్నారు.